# ఒక రాత్రి

కరెంట్ పోయిన
నవంబరు రాత్రి
ఒంటరిగా నేను
కొవ్వొత్తి
రాత్రి
మౌనంగా
కరుగుతుంటాయి
ఏ పిలుపు
తన గుండెను మ్రోగిస్తుందోనని
మొబైలు ఫోను ఎదురుచూస్తూ ఉంటుంది
గడియారపు సెకన్ల ముల్లు
గదిలో మౌనపు లోతుల్ని
కొలుస్తుంటుంది
హృదయాకాశంలో
దిగంతాలదాకా విస్తరించిన
దిగులు మబ్బులు
ఇందాకే వాన కురిసి
కిటికీకవతలి ప్రపంచాన్ని
కడిగేసింది
ఏ వాన కురిసి
నా లోపలి ప్రపంచాన్ని
కడగనుందో!

-- మూలా సుబ్రహ్మణ్యం